క్లుప్తంగా

క్రమశిక్షణా రహిత కార్యకలాపాలకు పాల్పడొద్దు



యాంటీ ర్యాగింగ్ చట్టాలను విద్యార్థులకు వివరిస్తున్న ఎస్సై శివనాగబాబు

గండేపల్లి: యువత క్రమశిక్షణ రహిత కార్యకలాపాల జోలికి పోవద్దని ఎస్సై యూవీ శివ నాగబాబు విద్యార్థులనుద్దేశించి పేర్కొన్నారు. మండలంలోని సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాలలో బుధవారం యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల నిజ జీవితంలో జరిగిన విషయాలు ఉదహరిస్తూ ర్యాగింగ్‌కు పాల్పడితే కలిగే అనర్థాలు, యాంటీ ర్యాగింగ్ చట్టం, ర్యాగింగ్ జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సీనియర్స్, జూనియర్స్ మధ్య స్నేహ భావం పెంపొందేలా కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు కృషి చేయాలని పెద్దాపురం ఎస్సై వి.మౌనిక సూచించారు. ప్రమాదకర పరిస్థితుల్లో 112 నంబర్‌కు డయల్ చేసి రక్షణ పొందాలన్నారు. శక్తి యాప్ పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె రవి శంకర్, యాంటీ ర్యాగింగ్ కమిటీ కో ఆర్డినేటర్ విన్నీ థెరిస్సా పాల్గొన్నారు.

వైభవంగా శ్రీచక్రస్నానం



మహావిష్ణువు ఆలయంలో స్వామి, అమ్మవార్లకు శ్రీచక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

తుని రూరల్: టి.తిమ్మాపురం శివారు విష్ణుపురం మహావిష్ణువు ఆలయంలో స్వామి అమ్మవార్లకు శ్రీచక్రస్నానం కార్యక్రమాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈనెల 10న శ్రీలక్ష్మీనారాయణ కల్యాణం నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు మూడవ రోజు శాస్త్రోక్తంగా శ్రీచక్ర స్నానం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పోల్నాటి శేషగిరి రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

ఏలేశ్వరం: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మహిళా సాధికారిత, మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు కుట్టుమిషన్ల శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మండల వ్యాప్తంగా 101 మందికి కుట్టుమిషన్ల శిక్షణ ఇచ్చి అనంతరం ఉచితంగా మిషన్లు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు జ్యోతుల పెదబాబు, మాజీ సర్పంచ్‌లు సూతి బూరయ్య, పసల సూరిబాబు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

గండేపల్లి: పన్నుల వసూలును వేగవంతం చేయాలని, మార్చి నెలాఖరుకు వంద శాతం లక్ష్యం పూర్తి చేయాలని ఎంపీడీఓ నాతి బుజ్జి సంబందిత సిబ్బందికి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ అధ్యక్షతను సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ కె చంద్రశేఖర్, ఏఓ చంద్రరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియపై శిక్షణ

గండేపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం రవాణా వాహనాల నమోదు, రైతువారీ కొనుగోలు ప్రక్రియపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 రబీ సీజన్‌కు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహణపై ధాన్యం కొనుగోలు సిబ్బందికి, రైతు సేవ కేంద్రాల వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు ఒక్కరోజు శిక్షణనిచ్చినట్టు ఏఓ సద్గురుమూర్తి తెలిపారు. ఎంఎల్ఓ పాయింట్ ఇన్‌చార్జ్ చక్రి, వీఆర్వోలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రత్తిపాడు: జాతీయ రహదారిపై ప్రత్తిపాడు లలో రాచపల్లి అడ్డరోడ్డు జంక్షన్ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు పెద్దాపురం మండలం గోరింట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మద్యం సేవించి, బైక్‌పై స్వగ్రామం వెళ్తున్నారు. వీరు రాచపల్లి అడ్డరోడ్డు వద్ద ప్రత్తిపాడుకి చెందిన ఎస్ అప్పలనాయుడు, అతని భార్యను ఢీకొన్నారు. ఈ సంఘటనలో ఎస్ అప్పలనాయుడు, అతని భార్య, గోరింట గ్రామానికి చెందిన చిన్న, అతని స్నేహితుడు గాయపడ్డారు. క్షతగాత్రులను ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. స్వల్ప గాయాలైన గోరింట యువకునికి, అప్పలనాయుడు, అతని భార్యకు చికిత్స అందించారు. చిన్నను 108లో కాకినాడ ఆసుపత్రికి తరలించారు.



ప్రత్తిపాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



ఏలేశ్వరంలో ఆవిర్భావ వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు



రౌతులపూడిలో కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



జగ్గంపేట నుంచి యువత పోరుకు కార్లలో కాకినాడ వెళుతున్న వైఎస్సార్ సీపీ నేతలు

పండుగలా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

- వాడవాడలా ఘనంగా సంబరాలు
- భారీ సంఖ్యలో హాజరైన పార్టీ శ్రేణులు

తుని: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకర్గాల్లో బుధవారం పండుగలా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ పార్టీని స్థాపించి 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, కోఆర్డినేటర్, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో తుని శ్రీరామా సెంటర్లో దివంగత వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ తుని పట్టణ శాఖ అధ్యక్షుడు అన్నవరం శ్రీను, యువజన విభాగం అధ్యక్షుడు ఏలూరి బాలు, నాయకులు సకురు నాగేంద్ర నెహ్రు, రేలంగి రమణాగౌడ్, కాసే కపిల్, జాన్ ఆనంద్, శిల్పర శెట్టి జగన్‌మోహన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా వేడుకలు

ఏలేశ్వరం: వైఎస్సార్‌సీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపు మేరకు పార్టీ నాయకులు బుధవారం వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఆవిష్కరించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏలేశ్వరంలో పార్టీనేత మున్సిపల్ కౌన్సిలర్ బదిరెడ్డి గోవిందు ఆధ్వర్యంలో స్థానిక నర్సీపట్నంరోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, జువ్విన వీర్రాజు, బదిరెడ్డి వెంకన్నబాబు, వాడపల్లి శ్రీను, పసల యేసుబాబు, డేగల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి

రౌతులపూడి: మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు బుధవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆదేశాలు మేరకు మండల కేంద్రమైన రౌతులపూడి మార్కెట్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ నాయకుడు వాసిరెడ్డి జమీలు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.



తుని శ్రీరామా సెంటర్లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేస్తున్న నాయకులు

యువతపోరుకు తరలివెళ్లిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ ప్రత్తిపాడు కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆదేశాలు మేరకు పార్టీ మండల శ్రేణులంతా భారీగా కాకినాడ తరలివెళ్లారు. జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సాయి, వాసిరెడ్డి భాస్కరబాబు, పార్టీ మండల కన్వీనర్ సీహెచ్‌వీవీ సత్యనారాయణ, అంకంరెడ్డి సతీష్‌కుమార్, రాయి ప్రసాద్, పార్టీ జిల్లా కార్యదర్శి కాకి నాని, సర్పం శ్రీను, సైపురెడ్డి వెంకటరమణ, అచ్చిర్తి సాంభమూర్తి, సోమరౌతు తిరుముల వెంకన్నదొర, కొరుప్రోలు దేవుడు, పక్కుర్తి జయబాబు, గొల్లు వెంకటరమణ, రుత్తల సత్యనారాయణ పాల్గొన్నారు.

ధర్మవరంలో..

ప్రత్తిపాడు రూరల్: ధర్మవరంలో వైఎస్సార్ సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు స్వగృహంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీరాజు కేక్ కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాకినాడలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువత పోరు కార్యక్రమంలో పాల్గొనేందుకు ర్యాలీగా తరలివెళ్లారు. నాయకులు నానిపల్లి చంటి, ముదునూరి సీతారామరాజు, మచ్చర్ల దాసు, కోలా తాతబాబు, జువ్వల సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయం వద్ద..

ప్రత్తిపాడు: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, కేక్ కట్ చేసి వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి, మండల పార్టీ కన్వీనర్ రామిశెట్టి బులిరామకృష్ణ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బెహరా దొరబాబు, గుడాల వెంకటరత్నం, శేరు కృష్ణ, ఎంపీటీసీలు సీంద్రపు భాస్కరరావు, పిల్లా చిన్న, డాక్టర్ అందే చిట్టికొండ, పార్టీ నాయకులు గౌతు స్వామి, గొల్లపల్లి కాశీ, జల్లిగంపల ప్రభాకరరావు, నాయకులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు అండగా వైఎస్సార్ సీపీ

కోటనందూరు: పేదలకు అండగా నిలిచేందుకే వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందని ఎంపీపీ లగుడు శ్రీనివాసు అన్నారు. వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం టీజే నగరంలో నిర్వహించారు. పార్టీ శ్రేణులు దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం 35 కార్లలో కాకినాడలో నిర్వహించే యువత పోరులో పాల్గొనేందుకు తరలివెళ్లారు. నాయకులు గొర్లి రామచంద్రరావు, లాలం బాబ్జీ, చింతకాయల చినబాబు, వెలగా వెంకటకృష్ణాజీ, నల్లమిల్లి గోవిందు పాల్గొన్నారు.

అన్నవరంలో ..

అన్నవరం: వైఎస్సార్‌సీపీ 15వ వ్యవస్థాపక దినోత్సవాన్ని అన్నవరంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్‌రోడ్డులో పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పంచారు. ఎంపీటీసీ దడాల సతీష్, వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, పార్టీ నాయకులు కొండపల్లి అప్పారావు, ఈరంకి ఉదయ్, తాటిపాక కృష్ణ. ఈగల రాఘవ, రాయుడు రాజు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఆవిర్భావంతోనే పేదలకు మేలు

జగ్గంపేట: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం ఒక సువర్ణ అధ్యాయమని, పేదలకు పార్టీలరహితంగా ఎంతో మేలు చేసిన ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ మాత్రమేనని జగ్గంపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి, మాజీ మంత్రి తోట నరసింహం అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగ్గంపేట పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగరవేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ అబద్ధపు హామీలిచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందని అన్నారు. జగ్గంపేట సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా నేతలు కరుటూరి వీర్రాజు, గుల్లా ఏడుకొండలు, ఒమ్మి రఘురాం, జగ్గంపేట మండల పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, గోకవరం పార్టీ అధ్యక్షుడు పాటి రాంబాబు, గండేపల్లి ఎంపీపీ చలగళ్ల దొరబాబు, జగ్గంపేట పట్టణ అధ్యక్షుడు కాపారపు ప్రసాద్, రామకుర్తి మూర్తి పాల్గొన్నారు.

యువత పోరుకు భారీగా తరలివెళ్లిన నేతలు

జగ్గంపేటలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం మాజీ మంత్రి తోట నరసింహం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన కాకినాడలో నిర్వహించే యువత పోరుకు పార్టీ శ్రేణులు తరలివెళ్లాయి. జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి తరలివచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు సుమారు 50 కార్లలో కాకినాడ తరలివెళ్లారు.



జగ్గంపేటలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి తోట నరసింహం

ప్రజా సంక్షేమ పాలన అందించిన ఘనత వైఎస్ జగన్‌దే

తొండంగి: పేద, మధ్య తరగతి వర్గాలకు ప్రజలకు సంక్షేమపాలన అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బత్తుల వీర బాబు అన్నారు. బుధవారం వైఎస్సార్ సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులతో కలిసి బెండపూడి శివారు తమ్మయ్యపేటలో నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం గంగబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, నాయకులు ఆరుమిల్లి ఏసుబాబు చౌదరి, సాపిశెట్టి చిన్న, బెక్కం చంద్రగిరి, బద్ది నూకరాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పెండ్యాల రామకృష్ణ, పెండ్యాల బాబి, కటకం ఈశ్వరరావు, మురాలశెట్టి సత్యనారాయణ, పేకేటి హరికృష్ణ, పెదపూడి రమణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గోకవరంలో..

గోకవరం: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం గోకవరంలో ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాతబస్టాండ్ సమీపంలోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కాకినాడలో చేపట్టిన యువత పోరు కార్యక్రమానికి గోకవరం మండలం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, ఎంపీపీ సుంకర శ్రీవల్లి, నాయకుడు సుంకర వీరబాబు, సొసైటీ మాజీ అధ్యక్షుడు దాసరి చినబాబు, నియోజకవర్గ లీగల్ అడ్వైజర్ గుల్లా ఏడుకొండలు, సమ్మెటి మోహన్, కండెల్ల పెద్దిరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుజ్జి రాజు, టౌన్ కన్వీనర్ బాడితబోయిన చిన్ని, కె.సుమంగళి, దంగేటి వెంకటరత్నం పాల్గొన్నారు.



టీజే నగరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



తమ్మయ్యపేటలో కేకు కట్ చేసిన మండల కన్వీనర్ బత్తుల వీరబాబు, నాయకులు



ధర్మవరంలో కేక్ కట్ చేస్తున్న పార్టీ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు



అన్నవరంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న పార్టీ నాయకులు



యువత పోరుకు తరలివెళ్లిన గోకవరం మండల వైఎస్సార్ సీపీ నాయకులు

ఫ్లడ్ కంట్రోల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

అన్నవరం: స్థానిక పంపా ప్రాజెక్ట్ బ్యారేజీ వద్ద రూ. 22 లక్షలు వ్యయంతో నిర్మించనున్న ఫ్లడ్ కంట్రోల్ భవనం నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్దాపురం ఇరిగేషన్ డివిజన్ ఈఈ జీ శేషగిరిరావు మాట్లాడుతూ పంపా ప్రాజెక్ట్ వద్ద ఫ్లడ్ కంట్రోల్ కార్యాలయం లేకపోవడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రధానంగా వర్షా కాలంలో ప్రాజెక్ట్‌కు వరదనీరు వచ్చే సమయంలో గేట్లు ఆపరేట్ చేసేటప్పుడు సిబ్బంది చెట్లు నీడన ఉండాల్సి వస్తోందన్నారు. దీంతో ఫ్లడ్ కంట్రోల్ భవనం నిర్మాణం కోసం గతంలో ప్రతిపాదనలు పంపించగా ప్రభుత్వం రూ.25 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో టెండర్ పిలవగా రూ.3 లక్షలు తక్కువగా రూ.22 లక్షలకు టెండర్ ఖరారైందని తెలిపారు. రెండు అంతస్తులుగా భవనం నిర్మిస్తారని, దిగువన సిబ్బంది ఆఫీసు, మొదటి అంతస్తులో మరో గది నిర్మించనున్నట్లు తెలిపారు. మూడు నెలల్లో భవన నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు.

పంపా ప్రాజెక్ట్ చైర్మన్ బైరవవజ్జుల శ్రీరామచంద్రమూర్తి, వైస్ చైర్మన్ నామాల సుబద్రరావు, ఇరిగేషన్ డీఈ సంతోష్ కుమార్, టీడీపీ నాయకుడు యనమల రాజేష్, ఏఈ పద్మజ, పంపా ఐజీ కే శ్రీదేవి నీటి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న పంపా ప్రాజెక్ట్ చైర్మన్ శ్రీరామచంద్రమూర్తి

వీఓఏలకు శిక్షణ

గండేపల్లి: స్థానిక ఎంఎస్ కార్యాలయంలో బుధవారం వీఓఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీఆర్‌డీఎ హెచ్‌డీ అనిల్ పాల్గొని, పడాల చారిటబుల్ ట్రస్ట్ సిబ్బంది పాల్గొని మహిళా చట్టాలు, పోక్సో చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీలు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్ష



సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

తుని: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎంయూ ఆధ్వర్యంలో బుధవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎంయూ తుని డిపో కార్యదర్శి సీహెచ్ సాయిరాం మాట్లాడుతూ 1.1/2019 సర్క్యులర్ అమలు చేయాలని, అదనపు సిబ్బంది పేరుతో తుని డిపో నుంచి డ్రైవర్లను కాకినాడ పంపే విధానానికి స్వస్తి పలకాలని కోరారు. జీఎస్.రావు, ఎం.శ్రీనివాస్, జీఎస్ఎల్ బాబు, వీవీ రమణ పాల్గొన్నారు.

అధిక దిగుబడులే లక్ష్యంగా భూసార పరీక్షలు

కిర్లంపూడి: రైతులు పండించే పంటలు అధిక అధిక దిబడులే లక్ష్యంగా భూసార పరీక్షలు నిర్వహిస్తామని డీడీ హరి, ఏడీఏ డీఆర్‌సీ మాధవి, ఎస్.దైవకుమార్ అన్నారు. మండలంలోని ఎస్.తిమ్మాపురం, చిల్లంగి, బూరుగుపూడిలో మండల వ్యవసాయశాఖ అధికారి జోకా అమృత అధ్యక్షతన భూసార పరీక్షలు, ఎరువుల వినియోగంపై బుధవారం రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. సంజీవ్, ఎస్. సుధా మాధురి తదితరులు ఉన్నారు.

కదం తొక్కిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

తుని రూరల్: విద్యార్థులు, నిరుద్యోగులు, యువత సమస్యలపై గళమెత్తేందుకు కాకినాడలో నిర్వహించిన యువత పోరుకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా బయలుదేరి వెళ్లారు. బుధవారం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా నాయకత్వంలో తుని మండలంలో అన్ని గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో వెలంపేట వై జంక్షన్‌లో బాబా రామ్‌దేవ్ ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ నుంచి బయలుదేరి కాకినాడ వెళ్లారు. వైఎస్సార్ సీపీ నాయకులు యనమల కృష్ణుడు, పోల్నాటి శేషగిరిరావు, దేవారపు సూర్యచక్రం, నాగం దొరబాబు, పోతల రమణ, పోతుల లక్ష్మణ్, గంటా చక్రరావు, దుంగల నాగేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లారు.

యువత పోరుకు తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ఏలేశ్వరం: కాకినాడలో బుధవారం నిర్వహించిన యువత పోరుకు నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు బుధవారం తరలివెళ్లారు. పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపుమేరకు ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల నుంచి వందలాదిగా ప్రత్యేక వాహనాల్లో కాకినాడ వెళ్లారు. ఏలేశ్వరం నుంచి వైఎస్సార్‌సీపీ నేతలు బదిరెడ్డిగోవిందు, సామంతుల సూర్యకుమార్, శిడగం వెంకటేశ్వరరావు, సుంకర రాంబాబు తదితర నేతలు ప్రత్యేక వాహనాల్లో కాకినాడ యువత పోరుకు వెళ్లారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు.



తుని నుంచి యువత పోరుకు బయలుదేరిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

'యువత పోరు'కు తరలిన శ్రేణులు

ప్రత్తిపాడు: వైఎస్సార్ సీపీ పిలుపు మేరకు కాకినాడ జిల్లా కేంద్రంలో బుధవారం తలపెట్టిన యువత పోరుకు ప్రత్తిపాడు నుంచి భారీ ఎత్తున వైఎస్సార్ సీపీ శ్రేణులు తరలివెళ్లాయి. సీనియర్ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు నాయకత్వాన నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున కార్లలో తరలివెళ్లారు. ముద్రగడ వెంట తరలివెళ్లిన వారిలో జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి, ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, పార్టీ నాయకులు గుడాల వెంకటరత్నం, శేరు కృష్ణ, బెహరా దొరబాబు, జల్లిగంపల ప్రభాకరరావు, గౌతు స్వామి, గొల్లపల్లి కాశీ, ఏడిద రెడ్డినాయుడు, రామిశెట్టి బులిరామకృష్ణతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

యువతను మోసగించిన కూటమి ప్రభుత్వం

తొండంగి: నిరుద్యోగ యువతను, విద్యార్థులను కూటమి ప్రభుత్వం మోసగించిందని తొండంగి మండలం వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు యువత పోరు కార్యక్రమానికి తొండంగి మండలం నుంచి ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో తొండంగి, ఏ.కొత్తపల్లి, గోపాలపట్నం, రావికంపాడు, పి.అగ్రహారం, శృంగవృక్ష, సీతారాంపురం, బెండపూడి, పెరుమాళ్లపురం,పైడికొండ, వేమవరం, కోన గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో బెండపూడి శివారు తమ్మయ్యపేటలో జాతీయరహదారికి చేరుకున్నారు. అనంతరం వారంతా వాహనాల్లో బయలుదేరి కాకినాడ తరలివెళ్లారు. పార్టీ మండల కన్వీనర్ బత్తుల వీరబాబు, జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం గంగబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, పార్టీ నాయకులు ఆరుమిల్లి ఏసుబాబు చౌదరి, సాపిశెట్టి చిన్న, బెక్కం చంద్రగిరి, బద్ది నూకరాజు, పార్టీ బీసీ సెల్ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పెండ్యాల రామకృష్ణ, మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు అంగుళూరి సుశీలరాణి, పెండ్యాల బాబి, కటకం ఈశ్వరరావు, మురాలశెట్టి సత్యనారాయణ, పేకేటి హరికృష్ణ, ఎస్సీసెల్ విభాగం అధ్యక్షుడు పెదపూడి రమణ పాల్గొన్నారు.



తొండంగి మండలం తమ్మయ్యపేట వద్ద యువత పోరుకు బయలుదేరిన పార్టీ శ్రేణులు



ర్యాలీగా వెళుతున్న ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబు, నాయకులు